# ఆదిలాబాద్-మంచిర్యాల



దినపత్రిక
# సూర్య
www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 15
జూన్ 2024 , పేజీలు 04


## ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు తగు చర్యలు
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ జూన్ 14 సూర్య మేజర్ న్యూస్**

ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలను



తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, జిల్లాల వారీగా ధరణి దరఖాస్తులు, ఇప్పటివరకు పూర్తి అయినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలాల వారీగా వచ్చిన ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు తదితర అంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఈడీఎం నదీం, అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంఘాలు ఆర్థికంగా
## ఎదిగేందుకు చర్యలు చేపట్టాలి
### - కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 జూన్ సూర్య మేజర్ న్యూస్ :**

మహిళా సంఘాలు స్వశక్తితో ఎదిగేందుకు ప్రోత్సహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు ఆర్థికంగా అభివృద్ధి, స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు లింకేజీలపై బ్యాంకు అధికారులు,సెర్ప్ సిబ్బంది,మెప్మా సిబ్బంది,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు స్వశక్తితో ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. వ్యాపారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఔత్సాహిక మహిళా సంఘాలు చేపల పెంపకం వైపు దృష్టి సారించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి సౌకర్యం ఉన్న చోట మత్స్యకారుల గ్రూపు సంఘాలు, ఎస్టీ సంఘాలు, ఎస్సీ సంఘాలను చేపల పెంపకంవైపు ప్రోత్సహించాలన్నారు. చేపల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్థిక తోడ్పాటునివ్వాలని సూచించారు. బ్యాంకు లింకేజీలు వందశాతం పూర్తవ్వాలని, స్త్రీనిధి రుణాలను వందశాతం సాధించాలని తెలిపారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పనితీరును మెరుగుపరుచుకోవాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కమ్యూనిటీ కో ఆర్డినేటర్ల పనితీరుపై నివేదికలు సమర్పించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్, స్త్రీ శక్తి మేనేజర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



### సింగరేణికి రావలసిన 28 వేల కోట్ల
## బకాయిలు చెల్లింపులకు చర్యలు చేపట్టండి
### - బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**మందమర్రి టౌన్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలు సుమారు 28 వేల కోట్ల రూపాయలు తక్షణమే సింగరేణికి చెల్లించేలా, సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వసూళ్లకు చర్యలు చేపట్టాలని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య హాజరై మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన వాస్తవ లాభాల నుండి 40 శాతం లాభాల వాటాను ప్రకటించి, కార్మికులు వారి పిల్లల చదువుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో జాప్యం చేయకుండా కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో తరచూ జరుగుతున్న ప్రమాదాల నిర్మూలనకు రక్షణ కమిటీలలో జాతీయ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, రక్షణ ట్రైపార్టైటెడ్ సమావేశాలలో ఇచ్చిన నిబంధనలు పాటించాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య కొరకు సీబీఎస్ఈ సిలబస్ సింగరేణి పాఠశాలలో ప్రవేశపెట్టేలా త్వరలోనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. త్వరలో శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించనున్న యూనియన్ 28వ ద్వై వార్షిక మహాసభలకు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి బిఎంఎస్ యూనియన్ ముందుంటుందని యాదగిరి సత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏరియాలోని కాసీపేట 2 గనికి చెందిన కార్మికులు గుర్రం ప్రదీప్ కుమార్, పలకపాటి సంతోష్, శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని కార్మికుడు కుంట రాజులు యూనియన్‌లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి యూనియన్ లోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు చాట్ల అశోక్, ఏరియా ఉపాధ్యక్షుడు డొనికల రమేష్, ఏరియా కార్యదర్శి చెట్టు వీరన్న, నాయకులు మంద రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 15 జూన్ 2024

### ప్రజా సమస్యల పరిష్కారం పై

# ప్రత్యేక చర్యలు

### - రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్

**మంచిర్యాల,జూన్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధరణి, ప్రజావాణి కార్యక్రమాల ద్వారా అందిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధరణి లోని వివిధ మాడ్యూల్స్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోక్ సభ ఎన్నికల కార్యచరణ ప్రకటనకు ముందే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1 లక్ష 38 వేల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.వారసత్వం,ముటేషన్,సవరణలు ఇతరత్రా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించాలని, అధిక దరఖాస్తులు పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని తెలిపారు.జి.ఎల్.ఎం.,టి.ఎం.33 దరఖాస్తులను డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేయడం జరుగుతుందని, స్థాయిల వారీగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రస్థాయిలో ప్రతి మంగళ,శుక్రవారంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యల దరఖాస్తులను సంబంధిత జిల్లా కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని,ఈ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలను పరిశీలిస్తుందని, ఈ క్రమంలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం / భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, తహసిల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నస్పూర్ మున్సిపాలిటీలో

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**శ్రీరాంపూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశము లో 20 అంశాలతో కూడిన పలు అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో 20 అంశాలకు గాను 20 అంశాలు ఆమోదించడం జరిగింది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువల శుభ్రం చేయాలని, పెద్ద కాలువలను అన్ని వార్డులలో జెసిబి తో శుభ్రం చేయాలని అన్నారు. అలాగే కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ తో మాట్లాడి నస్పూర్ పట్టణంలోని అన్ని వార్డులలో లూస్ వైర్స్, శిథిలావస్థలో ఉన్న కరెంటు పోల్స్ లు వెంటనే పరిశీలించి కొత్త ఫోల్స్ వెయ్యాలని, అలాగే మిషన్ భగీరథ త్రాగునీరు ప్రతి ఇంటికి, ప్రతిరోజు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు.ఇట్టి కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ సతీష్, ఆర్వో సతీష్, ఏ ఈ మధు, తాసిల్దార్ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### పోచమ్మ బోనాల పండుగకు

## ఏర్పాట్లు చేస్తున్న గౌడ కులస్తులు

**కడెం,జూన్ 14, సూర్య మేజర్ న్యూస్ :**





కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం రోజున జరిగే ఆలయ బోనాల పండుగను పురస్కరించుకొని గౌడ సంఘం కులస్తులు శుక్రవారం రోజున ఆలయం వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా ఆలయం పైన పైకప్పు భాగం నందు ఉన్న పెంకులను సర్ది, తిరిగి అమర్చి వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆదివారం రోజున జరిగే బోనాల పండుగ కార్యక్రమానికి గౌడ సంఘం కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘం ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## బ్యాంక్ మేనేజర్ కు ఘనంగా సన్మానం



**కుబీర్,జూన్ 14,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల యూనియన్ బ్యాంకులో బ్యాంక్ మేనేజర్ గా వీధులు నిర్వహించి శుక్రవారం బదిలీపై వెళ్తున్న కుబీర్ బ్యాంక్ మేనేజర్ గణేష్ కుమార్ ను కుబీర్ మండల నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కుబీర్ మండల,మారుమూల ప్రాంత ప్రజలకు బ్యాంకు ద్వారా ఎన్నో సేవలందించారని కొనియాడారు.

### పిల్లలందరికీ

## ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు టౌన్,జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**



ఆరోగ్యవంతమైన సమాజ ఏర్పాటుకు 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యార్థులకు ఈనెల 20వ తారీకున నులి పురుగు నియంత్రణ మాత్రలు వేయించాలని జిల్లా పాలన అధికారి అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఈనెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్ల పై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా పాలన అధికారి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జయరామ్ సింగ్ రాథోడ్ ,డిఇఓ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి అమ్మ ఒడి ఎన్జీవో ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**బెల్లంపల్లి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లిలో 266వ వారాలు అన్నదాన కార్యక్రమాల్ని రెండు చోట్లా నిర్వహించడం జరిగింది. ఈరోజు కీ.శే.తోడే బాపురెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారి కుమారుడు తోడే వెంకట క్రిష్ణరెడ్డి పూర్తి సహాకారంతో అన్నదానం చేయడం జరిగింది.బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు మరియు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,అటెండర్లకు మరియు వైద్య సిబ్బందికి, యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 300 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 266వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల మిత్ర బృందం దూడపాక బలరాం ,పీక లక్ష్మణ్, భూకాల రంజిత్ కుమార్,ముడిమడుగుల మహేందర్ చాకపెల్లి ఎంపీటీసీ, కపురపు కిరణ్, సాదిక్, అజయ్, ఎజాస్ పాషా, పాలెం రమేష్, రసకట్ల శ్రీమంత్, తిరుమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్లేకార్డ్స్,నల్ల బ్యాడ్జిలుతో నిరసన ప్రదర్శన చేసిన వాకర్స్ అసోసియేషన్.

**మంచిర్యాల టౌన్, జూన్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ని రాముని చెరువులో దుర్గాంధ వాసన వెదజలుతున్న మురికి నీటిని బయటకు ఎత్తి పోయాలని, చెరువు లో పేరుకు పోయిన మట్టిని పూడిక తీయాలనీ, అక్రమార్కుల నుండి రాముని చెరువు కట్టను కాపాడాలని,రాముని చెరువు సుందరికరణ అభివృద్ధి పనులను వెంటనే చెప్పట్టాలని స్థానిక ప్రజా ప్రతినిధులను,జిల్లా అధికారులు, మునిసిపల్ అధికారులు వాకర్స్ ఎదురుకొనే సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో కట్టపైన వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లేకార్డ్స్ పట్టుకొని, నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ మా ఆరోగ్య పరిరక్షణ కొరకు చెరువు కట్ట పైకి వాకింగ్ చేస్తుంటే,చెరువు లో నుండి వేదజాళుతున్న దుర్గంధ పూరితమైన వాసనా వలన అనారోగ్యానికి గురి అవుతున్నామానిన్నారు వాకర్స్ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా,మునిసిపల్ అధికారులు వెంటనే స్పందించి రాముని చెరువు ను అందంగా ప్రజలకు ఆహ్లాద్ధ పరిచే విధంగా,పరియాటక కేంద్రంగా తీర్చిదిద్దే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వాకర్స్ కోరారు.ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,ఉపాధ్యక్షులు చింతకింది రమేష్, తాలిబ్ ఖాన్,సలహాదారులు డాక్టర్ విశ్వశ్వర్రావు,ఎం రంగారావు,శ్రీనివాస్ రెడ్డి,జి సత్యనారాయణ మూర్తి,ఓజ్జెల మనోహర్ , కార్యవర్గ సభ్యులు,అంకం చంద్రయ్య,కె హేమాజీ,సలీమ్‌పాషా,కె రామస్వామి,వెంకటేశ్వర్లు,కె లక్ష్మణ్,శ్రీనన్న, కళ్యాణ్,విశ్వశ్వరా చారి,ఐలయ్య యాదవ్, ఎం రాజా చారి, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ బహిష్కరణ అనేది ఒక దుష్ప్రచారం-సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ చైర్మన్ డాక్టర్ సాప పండరి

కుబీర్,జూన్ 14,సూర్య మేజర్ న్యూస్

కుబీర్ మండలం పార్డి(కె) గ్రామంలో ఒక వర్గాన్ని గ్రామ బహిష్కరణ చేశారు అనే వార్త దుష్ప్రచారమని కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాప పండరి అన్నారు.ఇదే విషయమై గ్రామ ప్రజలను సంప్రదించగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో కులాలకు,మతాలకు అతీతంగా అందరం కలిసి జీవిస్తున్నామని,గ్రామంలో గ్రామ బహిష్కరణ అనేది దుష్ప్రచారం అని గ్రామస్తులు కొట్టి పడేశారు.అనంతరం డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించగా గ్రామస్తులు మరియు స్థానికుల వివరాల ప్రకారం కులాలకు అతీతంగా గ్రామస్తులందరూ కలిసిమెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి..కొవ్వొత్తులతో నిరసన ర్యాలి నిర్వహిస్తున్న అరె సంఘం నాయకులు.



**వాంకిడి, జూన్ 14,సూర్య మేజర్ న్యూస్,**
గురువారం రాత్రి పెద్దపల్లిలో ఆరేళ్ల బాలికను అత్యాచారం చేసి హతమార్చిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాత్రి అరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దహెగాం మండలానికి చెందిన మహేష్ ఉపాధి నిమిత్తం పెద్దపల్లిలోని రైస్ మిల్లులో పనిచేస్తున్నాడని. అదే రైస్ మిల్లులో పని చేసే డ్రైవర్ మహేష్ ఆరేళ్ల కూతురిని అత్యాచారం చేసి హతమార్చడం అమానుషం అని అన్నారు. వెంటనే పోలీసులు ఆ దుండగుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరె సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జైరాం, పిఎసిఎస్ చైర్మన్ జబోరె పెంటు, నాయకులు బోయిరె ప్రకాష్, మండోకార్ విలాస్, మల్లయ్య, పెంటు, కోలె సదాశివ్ గణేష్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానం శిక్షణలో డాక్టర్ ఏకాంబరం
## - మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఆన్లైన్లో నిర్వహణ - బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరు



**బెల్లంపల్లి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) -2020 అవగాహన శిక్షణ శిబిరంలో ఆన్లైన్లో పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టీ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో, యూజీసీ సౌజన్యంతో, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం–హైదరాబాద్ వారు మే 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆన్లైన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. అకాడమిక్ పరంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాల్గొని జాతీయ విద్యా విధానానికి సంబంధించిన మరియు బోధన అంశాలపై పలు విషయాలు తెలుసుకున్నారు.కాగా ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహంతో తాను ఈ శిక్షణలో భాగస్వామ్యం అయినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ ఏకాంబరం అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ప్రిన్సిపాల్ కు ధన్యవాదాలు తెలిపారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధకులు ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలలో భాగస్వామ్యం అవడంపై ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ముందు ముందు కూడా అందుబాటులోకి రానున్న ఇలాంటి అవకాశాలను బోధన సిబ్బంది సద్వినియోగం చేసుకొని కళాశాల అభివృద్ధికి మరియు అధ్యాపకుల స్వీయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## రక్త దాతకు బహుమానం

**ఖానాపూర్ రూరల్ జూన్ 14 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వేణు గోపాల కృష్ణ 56 సార్లు రక్తదానం చేసి ఎందరికో స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ఇప్పటికే ఎన్నో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవా ర్డులందుకున్నారు . వేణు గోపాల కృష్ణ లఘు చిత్ర ఉత్తమ నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా నంది అవార్డులందు కున్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఉత్తమ రక్తదాతగా బహుమతి అందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.ఎచ్.ఓ.ధనరాజ్,ఎం సి ఎచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సరోజ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాజేందర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మాధవి , డాక్టర్ దశ రత్, సురేష్,డాక్టర్ చైతన్య, ఎల్లేష్, అనిల్, సుధాషన్, రాకేష్, మన్సూర్, విజయ, సాయి, రాము, రాజు పాల్గొని డాక్టర్ వేణు గోపాల కృష్ణ ని అభినందించారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం
## ... పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రమా దేవి



**ఖానాపూర్ రూరల్ జూన్ 14 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రమాదేవి పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ట్రైనింగ్ చేసిన ఉపాధ్యాయులు ఉంటారని, ట్రైనింగ్ చేసిన ఉపాధ్యాయుల ద్వారానే నాణ్యమైన విద్య అందుతుంది అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాత ఎల్లాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్థి మారుతి, ఉపాధ్యాయులు వాల్గోట్ కిషన్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన పూర్వ విద్యార్థులు

**రామకృష్ణాపూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్.**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ స్థానిక సివి రామన్ హైస్కూల్లో సుమారు 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా సేవలందించి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన కొత్వాల్ సురేందర్ మే 31రోజున అనారోగ్య కారణాలతో మరణించడం జరిగినది, వారి మరణ వార్త తెలిసిన సివి రామన్ పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి ఆర్థిక భారాన్ని పడకుండా ఉండటానికి ముందుకొచ్చిన విద్యార్థులు వారి వంతు సహాయంగా ఒక లక్ష 25 వేల రూపాయలను జమచేసి గురువారం సాయంత్రం వారి కుమారుడు అయిన కొత్వాల్ ఆదిత్య అతని తల్లికి అందజేయడం జరిగినది అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. మాకు విద్యాబుద్ధులు నేర్పి ఈరోజు మేము ఇలా ఉన్నత స్థితిలో ఉంటానికి కారకులైన మా ఉపాధ్యాయులను మా తల్లిదండ్రులతో సమానంగా భావించి వారికి ఎప్పటికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగినది, ఇట్టి సహాయాన్ని అందజేసిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గురజాల రవీంద్రరావు హెడ్మాస్టర్ కనుకుంట్ల సురేంద్రరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు ఆ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన పెద్దపల్లి ఉప్పలయ్య పాల్గొని తెలియజేయడం జరిగింది.

## తీరిన విద్యుత్ సమస్య -స్పందించిన అధికారులు
## సూర్య కథనానికి స్పందన

**పెంబి, జూన్ 14,సూర్య మేజర్ న్యూస్:**
విద్యుత్ లైన్ లో అంతరాయంతో మండల కేంద్రంలోని 1వ, 2వ వార్డుల్లోని వీధి దీపాలు వెలగక 3 రోజులు



ఇబ్బందిగా మారింది. ఇదే నేపథ్యంలో “చీకట్లో మగ్గుతున్న వీధులు” అనే శీర్షిక న శుక్రవారం సూర్య దిన పత్రిక లో కథనం ప్రచురితం అయింది. అయితే స్పందించిన విద్యుత్ అధికారి ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఉదయం వెంటనే విద్యుత్ సిబ్బందితో మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు.

## రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి టౌన్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్.**
నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియా రహదారిలో గుంతలు పడడంతో నిత్యం ప్రమాదాలు జరుతున్నాయి. గుంతల వల్ల వాహనదారులు, పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను విముక్తి కలిగించాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, 7వ వార్డ్ నాయకులు, పలువురు నేతలు ఏకమై శుక్రవారం రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను ప్రత్యక్షంగా వారే పార చేతబూని గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తీసుకున్న నిర్ణయం, ఆదర్శ వంతంగా ఉందని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు ఇంచార్జ్ ఎండి పాషా, నాయకులు సంఘీ సంతోష్, కూకట్ల తిరుపతి యాదవ్, లక్ష్మణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికుల మృతి విచార కరం
## - ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్

**మంచిర్యాల టౌన్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్.**
మంచిర్యాల పట్టణంలో గురువారం జరిగిన ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికులు ముగ్గురు కార్మికులు మరణించడం విచారకరమని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ శు క్రవారం ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన కార్మిక కుటుంబాలకు భవన నిర్మాణ యజమాని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా గాయపడ్డ కార్మికులకు వారికి నయమయ్యే వరకు ఆసుపత్రి ఖర్చులు, కుటుంబ పోషణ చూసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణానికి సరైన అనుమతులు లేనప్పటికీ భవన నిర్మాణం చేపట్టిన యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చూసి చూడనట్టుగా వివరిస్తూ, ఇటువంటి ప్రమాదాలకు పరోక్షంగా కారణమవుతున్న మున్సిపల్ అధికారులపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా అధికారులు తగిన అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణలపై చర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ యజమానులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ, అనుమతులు లేకుండా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతూ పొట్ట కూటికోసం వచ్చి, పని చేసుకుంటున్న కార్మికులను బలికొంటున్నారని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై, అనుమతులకు మించి చేపడుతున్న నిర్మాణాలపై, బహుళ అంతస్తులు దృష్టి పెట్టి, ఆయా యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అధికారులు సైతం భవన నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సన్మానం

**నిర్మల్ జూన్ 14, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ కాలనికి చెందిన దొంతుల సంధ్య - ప్రవీణ్ ల కూతురు దొంతుల హర్ష కర్రసాములో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది.ఈ సందర్భంగాఆమెను శుక్రవారం నిర్మల్ జిల్లా జడ్పీటీసీ ఫోరమ్ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దశరథ్, నిఖిల్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 317 జి ఓ బాధితులను స్థానిక జిల్లాలకు పంపాలి

**-టి ఎన్ జి ఓస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**మంచిర్యాల టౌన్, జూన్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ



సమావేశంలో పాల్గొన్న టిఎన్‌జిఓస్.మంచిర్యాల జిల్లా నాయకులు.శుక్రవారం టీఎన్జీవో భవన్ నాంపల్లి హైదరాబాద్‌లోని కేంద్ర సంఘం కార్యాలయంలో టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య పాలుగొన్నారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వ్యవస్థను రద్దుచేసి పాత పెన్షన్ వ్యవస్థను అమలు చేయాలని,317 జిఓ.బాధితులను స్థానిక జిల్లాలకు పంపాలని,రెగ్యులర్ ట్రాన్స్ఫర్లను చేపట్టాలని,పిఆర్సి అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న డిఏ.లను వెంటనే ఇవ్వాలని,పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం చేయాలని సమావేశంలో కోరారు.కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నికైన టీఎన్జీవో కేంద్ర సంఘం నూతన ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సైని కి శు భాకాంక్షలు తెలుపుతూ టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్‌ను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా తరపున ఘనంగా సన్మానం చేశారు.

## లెవల్ బ్రిడ్జి పనుల్లో నాణ్యత ఉండాలి

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్.**

**నేరడిగొండ, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని రాజుర గ్రామంవద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న లోవెల బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులకు ఇబ్బంది కాకుండా ఉండాలని కాంట్రాక్టర్ని అన్నారు. బ్రిడ్జి పనులలో నాణ్యతమైన వస్తువులను వాడాలన్నారు. రాజురాలోని మురికి కాలువలను పరిశీలించారు.అనంతరం ఐకెపి సిబ్బంది ద్వారా స్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను అందించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రాథోడ్ సజన్ ఎలేటి రవీందర్ రెడ్డి గణేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఎంపి నగేష‌ను సన్మానించిన బీజేవైయం నాయకులు

**వాంకిడి, జూన్ 14,సూర్య మేజర్ న్యూస్,**

నూతనంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన గోడం నగేష్ ను బీ జే వై యం జిల్లా అధ్యక్షుడు ఎలగతి సుచిత్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కొమురంభీం జిల్లా ప్రతి గతులపై చర్చించారు. జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రంలో బీజేవైయం వాంకిడి మండల అధ్యక్షుడు మండోకార్ వికాస్, బీజేపీ మండల కార్యర్శి మహేష్, వానేష్ పాల్గొన్నారు.



## కజ్జర్ల పాఠశాలలో వైభవంగా అక్షరాభ్యాసం

**తలమడుగు,జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 12 తేదీ నుంచి పాఠశాల ప్రారంభమైన సంగతి తెలిసిందే అందులో భాగంగా ప్రాథమిక పాఠశాల కజ్జర్లలో



శుక్రవారం రోజు 2024-2025 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులందరికీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేయించి, ఆశీర్వాదములు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కిష్టమ్మ , ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేష్ , సెక్రటరీ శోభ మేడం , అంగన్వాడీలు అనసూయ మేడం,రాధ మేడం,శోభ మేడం మరియు గ్రామ పెద్దలు అగ్గిమల్ల గంగన్న,రాము పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**జైనూర్ మే 14సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జైనూర్ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారుఈ



సందర్భంగా అడా వెంకటేష్ మాట్లాడుతూ ఆదివాసీ గర్భిణీ మహిళలకు ఎక్కువ రక్తం ఉండదు కాబట్టి వారికి అత్యవసర సమయంలో వారికి అందించడం జరుగుతుంది అని తెలిపారు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో గిరి పల్లెల నుంచి రోగులకు రక్తం అవసరం ఉంటే మా సంస్థకు సమాచారం అందిస్తే వారికి రక్తం అందించడం జరుగుతుంది అని తెల్పారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సందీప్ కుమార్ పవన్ శంకర్ కొలం భీంరావు దిలీప్ రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**తలమడుగు,జూన్ 14, సూర్య మేజర్ న్యూస్**

రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరతో బిల్లులు రాసి ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య కోరారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో శుక్రవారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య విత్తన దుకాణాలను సందర్శించి వారికి కీలక ఆదేశాలు మరియు తగు సూచనలను అందించారు. బిల్లులో ఏ విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు వాటి పేరు మరియు ఎక్స్పైరి డేట్,లాట్ నెంబర్ రాయాలని పేర్కొన్నారు. విత్తనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు రిజిస్టర్ బుక్కులో తప్పకుండాఎక్కించాలి అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన బిల్లులు ఇవ్వకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారితోపాటు మండల వ్యవసాయ అధికారి బి మహేందర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సరిత సౌజన్య రవిన పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉద్యమంలో

## అందరూ భాగస్వాములు అవ్వాలి

**...ఎమ్మెల్యే డా పాల్వాయి హరీష్ బాబు**



**కాగజ్ నగర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మండలంలోని ఆరేగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడీడు పిల్లలందరూబడిలోనే ఉండాలని, అందులోనూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నటికీ ప్రత్యామ్నాయం కాజాలవని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని తెలిపారు.అనంతరం పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసి అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత బ్యూటీషియన్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం




**కాగజ్ నగర్ టౌన్,జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఉచిత బ్యూటీషియన్ శిక్షణను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినరసింహం మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ కింద ఇచ్చే ఈ ఉచిత బ్యూటీషియన్ శిక్షణా కోర్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ శిక్షణ వల్ల విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.45 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ లో పలు అంశాలు బోధించనున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త బి శారద మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత బ్యూటీషియన్ శిక్షణను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. నేటి సమాజంలో ఇలాంటి నైపుణ్య శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాటు భవిష్యత్తులో వారి కాళ్ల పైన వారు నిలబడే దిశగా ఈ కోర్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రాణి, శిక్షణ నిపుణురాలు రవళి, కళాశాల అధ్యాపకురాలు ఈ శారద, ఆర్ కృష్ణవేణి,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**నిర్మల్ జూన్ 14, సూర్య మేజర్ న్యూస్**



విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ ఇంజినీర్ బి.శ్రీనివాస్ అన్నారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ నిర్మల్ సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టామన్నారు. అవగాహన లోపం, నిర్లక్ష్యం, గృహాలలో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడడంతో విద్యుత్ ప్రమాదాలు ఏర్పడుతున్నాయన్నారు.